e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 09-02-2026 సంపుటి : 1 సంచిక :233 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## మలేషియాకు బయలుదేరిన ప్రధాని మోదీ..

### ఈ పర్యటన భారత్‌కు ఎందుకు ప్రత్యేకమైనదో తెలుసా?

- మలేషియాలోని భారతీయ సమాజం ప్రధాని మోదీ పర్యటన పట్ల ఆసక్తిగా ఎదురు చూస్తోంది
- 750 మందికి పైగా కళాకారులు కలిసి ఒకే వేదికపై ప్రదర్శనలు ఇవ్వబోతున్నారు
- ఇది ప్రధాని మోదీ మలేషియాలో చేసిన మూడవ పర్యటన...
- రెండు దేశాలు తమ భవిష్యత్ రోడ్ మ్యాప్ గురించి నిర్దిష్ట నిర్ణయాలు తీసుకోవచ్చు

2 లో

భారతదేశం-మలేషియా సంబంధాలను కొత్త శిఖరాలకు చేర్చే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం శనివారం (ఫిబ్రవరి 07) మలేషియాకు బయలుదేరారు . పర్యటనకు ముందు, రక్షణ, భద్రత, ఆర్థిక వ్యవస్థ, ఇన్నోవేటివ్ వంటి కీలక రంగాలలో మలేషియాతో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని భారతదేశం కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. బయలుదేరే ముందు, ప్రధానమంత్రి మోదీ భారతదేశం- మలేషియా మధ్య చారిత్రాత్మక సంబంధం ఉందని, ఇది సంవత్సరాలుగా క్రమంగా బలపడుతోందని పేర్కొన్నారు. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో వివరణాత్మక చర్చల కోసం ఆయన తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. రక్షణ - భద్రతా సహకారంతో పాటు వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతికత, ఆవిష్కరణలకు కొత్త దిశలతో సహా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి పెడతామని ప్రధాని మోదీ అన్నారు. మలేషియాలోని భారతీయ సమాజం ప్రధాని మోదీ పర్యటన పట్ల ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ప్రధాని మోదీకి స్వాగతించడానికి కౌలాలంపూర్‌లో "వెల్‌కమ్ మోదీ జీ" అనే పేరుతో ఒక గ్రాండ్ కమ్యూనిటీ ఈవెంట్ ఏర్పాటు చేశారు. 750 మందికి పైగా కళాకారులు కలిసి ఒకే వేదికపై ప్రదర్శనలు



## కాంగ్రెస్‌ను ఓడించేందుకు భాజపా, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం..!!

### : సీఎం రేవంత్‌రెడ్డి

**పరిగి:** రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. "గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నాం. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది.

..2వ పేజీలో

## ఏపీలో సరికొత్త సాంకేతిక... విప్లవం..!!

### అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం

- దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక
- ఘట్టానికి అమరావతి వేదికగా ముందడుగు పడింది
- దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రానుంది
- ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేయాలి
- డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలి
- సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా నిలవనుంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి:** దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక ఘట్టానికి అమరావతి వేదికగా ముందడుగు పడింది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి రానుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కోసం ప్రభుత్వం 50ఎకరాలు కేటాయించింది. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సర్స్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ లాంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకో సిస్టం విస్తరణ, లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచంలో బోస్టన్, సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా ఇది నిలవనుంది.

## శ్రీశైలం మహా శివరాత్రి... బ్రహ్మోత్సవాలు..!!

### సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ఆహ్వానం

- భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- మహానందిలో జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎంను ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి
- నంద్యాల జిల్లాలోని కొలువ తీరిన శ్రీశైలం పుణ్యక్షేత్రం లక్షలాది భక్తుల కొంగు బంగారంగా నిలుస్తోంది
- ఫిబ్రవరి 15వ తేదీన జరగబోయే మహా శివరాత్రి ఉత్సవానికి ఆలయం సర్వాంగ సుందరంగా సిద్ధం
- తదితర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున మాలలు ధరించిన భక్తులు తరలివస్తున్నారు



మహా శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18 వరకు శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు.

2 లో

**అమరావతి:** మహా శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18 వరకు ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం ఇచ్చారు. మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు సీఎంకు వివరించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత,

## కూటమి ప్రభుత్వం విజయాలు మరో... 20 ఏళ్లు కొనసాగాలి

### 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ఉంది

- వికసిత్ భారత్ దిశగా ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్నో సంస్కరణలు చేశారు
- రాజకీయాలు పక్కన పెట్టి 120 కోట్ల మంది భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా,
- యువత ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేలా బడ్జెట్ నిర్మాణం సాగింది
- వచ్చే 20ఏళ్లు 7శాతం వృద్ధి రేటు కొనసాగించేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపొందించారు
- రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ.10,134 కోట్లు, అమరావతి కోసం రూ.1,120 కోట్లు కేటాయింపు
- కేంద్రం సాయంతో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించింది
- రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయి, పండ్లు కాసే సమయానికి కసాయికి అప్పగించవద్దు
- పోలవరం నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోంది
- విశాఖ స్టీల్ ప్లాంట్ జనవరిలో రూ.52 కోట్లు లాభాలు సాధించింది : రామ్మోహన్ నాయుడు

**రాజమహేంద్రవరం:** 2047 నాటికి వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వికసిత్ భారత్ దిశగా ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్నో సంస్కరణలు చేశారని చెప్పారు. రాజకీయాలు పక్కన పెట్టి 120 కోట్ల మంది భవిష్యత్‌ను నిర్దేశించే విధంగా, యువత ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేలా బడ్జెట్ నిర్మాణం సాగిందని పేర్కొన్నారు. వచ్చే 20ఏళ్లు 7శాతం వృద్ధి రేటు కొనసాగించేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపొందించారని చెప్పారు. రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ.10,134 కోట్లు, అమరావతి కోసం రూ.1,120 కోట్లు బడ్జెట్‌లో కేటాయిచా



రని తెలిపారు. కేంద్రం సాయంతో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు.

..2వ పేజీలో

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు భాజపా, బీఆర్ఎస్...

# చీకటి ఒప్పందం..!!

(మొదటిపేజి తరువాయి) భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి?మోదీని చూసి ఓటేస్తే.. గల్లీ భాజపా నేతలు పనిచేయకపోతే మోదీని అడగలేము కదా?... పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం



చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాల ముసుగులో రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది" అని సీఎం హామీ ఇచ్చారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

## శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు..!!

(మొదటిపేజి తరువాయి) రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అదే విధంగా మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు. నంద్యాల జిల్లాలోని కొలువ తీరిన శ్రీశైలం పుణ్యక్షేత్రం లక్షలాది భక్తుల కొంగు బంగారంగా నిలుస్తోంది. ఫిబ్రవరి 15వ తేదీన ఘనంగా జరగబోయే మహా శివరాత్రి ఉత్సవానికి ఆలయం సర్వాంగ సుందరంగా సిద్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున మాలలు ధరించిన భక్తులు తరలివస్తున్నారు. ఇందుకోసం అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

## కూటమి ప్రభుత్వం విజయాలు మరో...

# 20 ఏళ్లు కొనసాగాలి

(మొదటిపేజి తరువాయి) ఈ విజయాలు మరో 20 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని, పండ్లు కాసే సమయానికి కసాయికి అప్పగించవద్దని విజ్ఞప్తి చేశారు. పోలవరం నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ జనవరిలో రూ.52 కోట్లు లాభాలు సాధించిందని గుర్తు చేశారు.

## శాటిలైట్లను మసిచేసే.. చైనా 'మైక్రోవేవ్ వెపన్'..

బీజింగ్: శత్రువు ఏ రూపంలో వచ్చినా ఎదుర్కొనేలా ఎప్పటికప్పుడు కొత్తకొత్త ఆయుధాలు పుట్టుకొస్తున్నాయి. తాజాగా అదే బాటలో చైనా శక్తిమంతమైన ఆయుధాన్ని అభివృద్ధి



చేసింది. భూమి నుంచే శాటిలైట్లను ధ్వంసం చేయగల హై-పవర్ మైక్రోవేవ్ వెపన్ సిస్టమ్ తయారుచేసింది. ఈ మేరకు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పేర్కొంది. క్షిపణులు, తుపాకులను మించిన అధునాతన ఆయుధాలపై దృష్టి సారించిన పలు దేశాల సైన్యాలు తక్కువ ఖర్చుతో కూడిన శక్తిమంతమైన ఆయుధాల వైపు దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో హై-పవర్ మైక్రోవేవ్ వెపన్స్ సిద్ధం అవుతున్నాయి (వీఅఎతీశీఖుజవ రావర్‌వఎ). ఈ కాన్సెప్ట్‌తో చైనా (జష్త్రఱఅఖు)లోని నార్త్‌వెస్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ టెక్నాలజీలోని వాంగ్ గ్యాంగ్ బృందం వ్రా+1000జ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఈ డివైజ్ నుంచి సుదీర్ఘంగా మైక్రోవేవ్ పల్స్ జనరేట్ అవుతుంటాయి. నాలుగు మీటర్ల పొడవు, ఐదు టన్నుల వరకు బరువు ఉండే ఈ పరికరం.. ఒక నిమిషం పాటు 20 గిగావాట్ల శక్తిని ఎలాంటి ఆటంకం లేకుండా అందించగలదు. ప్రస్తుతం ఉన్న ఈ తరహా వ్యవస్థలు భారీ పరిమాణంతో.. కొన్ని సెకన్ల వరకు మాత్రమే శక్తిని ఉత్పత్తిచేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ (ూఖతీశ్రీఱఅఎ) శాటిలైట్లపై చైనాలో ఎప్పటినుంచో ఆందోళనవ్యక్తం అవుతోంది. అవి దేశభద్రతకు ముప్పుగా మారాయని ఆ దేశ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాంతో స్టార్‌లింక్ కిల్లర్‌ను తయారు చేసుకోవాలనే వాదన ఎప్పటినుంచో ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ఆయుధం గురించి కథనం రావడం గమనార్హం. భూదిగువ కక్ష్యలో ఉండే ఉపగ్రహాలకు ఈ మైక్రోవేవ్ వెపన్ అంతరాయం కలిగించగలదు.. ధ్వంసం కూడా చేయగలదని మీడియా కథనం పేర్కొంది. ట్రక్కులు, నౌకలు, అంతరిక్షం నుంచి కూడా ఈ వ్యవస్థను మోహరించవచ్చని తెలుస్తోంది. వ్రా+1000జ కన్నా ముందు చైనా వద్ద హరికేన్ సిరీస్ హై పవర్ మైక్రోవేవ్ (వ్రూవీ) ఆయుధాలున్నాయి. స్వల్పశ్రేణి గగనతల రక్షణ కోసం వాటిని రూపొందించారు. అవి రెండు నుంచి మూడు కిలోమీటర్ల పరిమిత దూరంలో డ్రోన్లను లక్ష్యంగా చేసుకోగలవు. ఈ క్రమంలో దీర్ఘశ్రేణి లక్ష్యాలను ఎదుర్కోగల వ్యవస్థను చైనా రూపొందించినట్లు పరిశోధకులు వెల్లడించారు.

## మలేషియాకు బయలుదేరిన ప్రధాని మోదీ..

(మొదటిపేజి తరువాయి) ఇవ్వబోతున్నారు. ఈ కార్యక్రమం మలేషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావచ్చని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ రికార్డు కోసం ఇప్పటికే దరఖాస్తు



సమర్పించారు. ఇది ప్రధాని మోదీ మలేషియాలో చేసిన మూడవ పర్యటన. ఆగస్టు 2024లో భారతదేశం-మలేషియా సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఎదిగిన తర్వాత ఆయన తొలిసారిగా ఈ పర్యటనకు వస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా, రెండు దేశాలు తమ భవిష్యత్ రోడ్ మ్యాప్ గురించి నిర్దిష్ట నిర్ణయాలు తీసుకోవచ్చని భావిస్తున్నారు. మొత్తంమీద, ప్రధాని మోదీ పర్యటన కేవలం స్వాగతం, వేడుకకే పరిమితం కాకుండా, భారతదేశం - మలేషియా మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగుగా మారబోతుంది. "వెల్‌కమ్ మోదీ జీ" కార్యక్రమానికి దాదాపు 15,000 మంది భారత సంతతికి చెందిన వారు హాజరవుతారని భారత హైకమిషన్ తెలిపింది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద, మూడవ పురాతన భారతీయ సంతతి సమాజానికి మలేషియా నిలయం. అందుకే ప్రధాని మోదీ పర్యటన దౌత్యపరంగానే కాకుండా భావోద్వేగపరంగా కూడా ముఖ్యమైనదిగా భావిస్తున్నారు.

## నడి సంద్రంలో చమురు స్మగ్లింగ్..

### పట్టుకున్న కోస్ట్‌గార్డ్

నడి సముద్రంలో చమురు స్మగ్లింగ్ చేస్తున్న ఓ ముఠాను భారత కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమర్థవంతంగా అడ్డుకున్నారు. ముంబయికి 100 నాటికల్ మైళ్ల దూరంలో నిర్వహించిన ఆపరేషన్‌లో మూడు నౌకలను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు అధికారులు ఓ



ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో అనుమానస్పద కదలికలను కోస్ట్‌గార్డ్ అధికారులు గుర్తించారు. దీంతో సమీపంలోని ఓడల రాకపోకలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో మూడు నౌకలను అడ్డుకుని తనిఖీ నిర్వహించారు. సిబ్బందిని విచారించారు. ఈ క్రమంలో చమురు స్మగ్లింగ్ బండారం బయటపడింది. ప్రస్తుతం ఘర్షణలు జరుగుతున్న వివిధ దేశాల నుంచి తక్కువ ధరకు చమురును సేకరించి పెద్దమొత్తంలో దానిని అక్రమంగా రవాణా చేసేందుకు ఈ ముఠా కొత్త విధానాన్ని రూపొందించిందని కోస్ట్‌గార్డ్ అధికారులు పేర్కొన్నారు. ఈ చమురును అంతర్జాతీయ జలాల్లో నుంచి మోటార్ ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. ఇలా చేస్తూ భారత్‌తో సహా తీర ప్రాంత రాష్ట్రాలకు చెల్లించాల్సిన కస్టమ్స్ సుంకాలను ఎగ్గొడుతున్నట్లు అధికారులు గుర్తించారు. వివిధ దేశాల్లో పనిచేసే హ్యాండ్లర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ ముఠా నడుస్తుందని గుర్తించినట్లు తెలిపారు. ఎవరికీ పట్టుబడకుండా ఉండేందుకు తరచూ ఓడల గుర్తింపులను మారుస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఇక, నౌకలను అదుపులోకి తీసుకొని.. తదుపరి దర్యాప్తు కోసం ముంబయికి తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ముఠా సభ్యులను స్థానిక పోలీసులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన నౌకల యజమానులు విదేశాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.

## సమస్యంటూ సోషల్ మీడియాలో

# విద్యార్థుల పోస్ట్..

### క్షణాల్లో పరిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్!

**మా ఊర్లో సమస్య ఉంది పరిష్కరించండి మహా ప్రబో అంటూ అధికారుల చుట్టూ తిరిగినా కొన్ని సార్లు మన సమస్యలకు పరిష్కారం దొరకదు. కానీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాత్రం సోషల్ మీడియాలో విద్యార్థులు పెట్టిన ఒక పోస్ట్‌ను చూసి వాళ్ల సమస్యకు పరిష్కారం చూపారు. పవన్ సర్.. మా ఊరికి రోడ్డు వేయండి అంటూ విద్యార్థులు సామాజిక మాధ్యమాల ద్వారా పంపిన సందేశాన్ని చూసిన పవన్ కల్యాణ్.. బురద రోడ్డులో ప్రతి రోజు స్కూలుకు వెళ్లడానికి వారు పడుతున్న ఇబ్బందులు, వారి ఆవేదన చూసి చలించిపోయారు. తక్షణమే అధికారులతో వివరాలు తెప్పించుకుని రోడ్డు మంజూరు చేయించారు.**



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామానికి చెందిన పాఠశాల విద్యార్థులు రోడ్డు లేక స్కూలుకు వెళ్లేందుకు తెగ ఇబ్బందులు పడుతున్నారు. తాము పడుతున్న ఇబ్బందులు చెప్పుకుంటూ సోషల్ మీడియాలో వేదికగా ఏపీ డిప్యూటీ పవన్ కళ్యాన్‌కు ఓ వీడియో సందేశం పంపారు. అది చూసిన పవన్ కల్యాణ్ దానిపై వెంటనే స్పందించి స్థానిక జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. అంచనాలు రూపొందించి తక్షణం రోడ్డు మంజూరు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలతో శాంక్షన్ ఆర్డర్ వచ్చింది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లె నుంచి నిత్యం స్కూళ్లకి వెళ్లే విద్యార్థులు, పంట పొలాలకి వెళ్లే రైతుల కష్టాలు తీరనున్నాయి.

**ఇప్పటికే ఉదయగిరి నియోజకవర్గంలో రూ. 55 కోట్లతో రోడ్లు...** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఉదయగిరి నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే పల్లెపండగ 1.0, పల్లెపండగ 2.0తో పాటు సాస్కీ నిధులతో సుమారు రూ. 55 కోట్ల విలువ చేసే రోడ్లు అభివృద్ధి చేశారు. నెల్లూరు జిల్లా పరిధిలో ఆ నియోజకవర్గంలో మొత్తం 641 రోడ్లు నిర్మాణం చేపట్టారు. పల్లెపండగ 1.0లో రూ. 26.6 కోట్లతో 437 రోడ్ల పనులు, 2.0లో 200 రోడ్ల పనులు నిర్మాణం చేపట్టారు. సాస్కీ నిధులతో మరో నాలుగు ప్రధాన రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. సాస్కీ నుంచి మొత్తం రూ. 9 కోట్లు వెచ్చించారు. ఈ నిధులతో దుత్తలూరు మండల పరిధిలోని డికేడీ రోడ్డు నుంచి కొత్తపేట మధ్య 6.5 కిలోమీటర్లు, కొండాపురం మండల పరిధిలో నేకునంపేట, ఇసుకపాలెం మధ్య 5.8 కిలోమీటర్లు, సీతారాంపురం మండల పరిధిలో కేయూఎస్ రోడ్డు, దేవిశెట్టిపల్లి మధ్య, వింజమూరు మండల పరిధిలో రావిపాడు అప్రోచ్ రోడ్డుల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. ఈ రోజు గజ్జలవారిపల్లి విద్యార్థుల అభ్యర్థనతో డిప్యూటీ సీఎం ఆదేశంతో ఈ రోడ్డును అదనంగా మంజూరు చేశారు.

## అభ్యర్థులకు బిగ్ అలర్ట్.. లాసెట్ షెడ్యూల్ విడుదల..

**తెలంగాణలో విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న న్యాయశాస్త్ర కోర్సులైన 3/5 ఏళ్ల లాడీ, 2 ఏళ్ల లావీ ప్రవేశాల కోసం TG లాసెట్, TG పీజీ లాసెట్ 2026-27 నోటిఫికేషన్ విడుదలయింది. ఫిబ్రవరి 10 నుండి దరఖాస్తులు ప్రారంభం కానున్నట్లు ఉస్మానియా వర్సిటీ పేర్కొంది. ఇక మే 12 హాట్ టికెట్స్, మే 18న పరీక్షలు జరగున్నట్లు నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది.**





తెలంగాణలో న్యాయశాస్త్ర కోర్సు ల్లో ప్రవేశాలకు ఎదురుచూస్తున్న విద్యార్థులకు కీలక అప్‌డేట్ వచ్చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి గాను టీజీ లాసెట్ (TG LAWCET), టీజీ పీజీ లాసెట్ (TG PGLCET) నోటిఫికేషన్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం విడుదల చేసింది. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు ఈ ఏడాది కూడా ఉస్మానియా యూనివర్సిటీయే ఈ పరీక్షలను నిర్వహిస్తోంది. 3 ఏళ్ల ఎల్.ఎల్.బి, 5 ఏళ్ల ఎల్.ఎల్.బి కోర్సులతో పాటు రెండేళ్ల ఎల్.ఎల్.ఎం కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నోటిఫికేషన్ వర్తిస్తుంది.

**ముఖ్యమైన తేదీలు ఇవే:** తెలంగాణ లాసెట్‌కు సంబంధించి ఫిబ్రవరి 8, 2026న నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 10 తేదీ నుంచి ఈ పరీక్ష ప్రేవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం కానున్నాయని.. అలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 1వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. అలాగే మే 3 నుంచి 8 వ తేదీ వరకు దరఖాస్తులో ఏవైనా సవరణలు ఉంటే చేసుకోవచ్చని పేర్కొంది. అలాగే మే 18న పరీక్ష జరగనుందని.. మే 12 నుంచే హాట్ టికెట్లు అందుబాటులో ఉండనున్నట్టు అధికారులు పేర్కొన్నారు.

**రిజిస్ట్రేషన్ ఫీజు వివరాలు:** TG LAWCET (3-YDC n+& 5- YDC): సాధారణ అభ్యర్థులకు రూ. 900, ఎస్సీ/ఎస్టీ అండ్ పీహెచ్ అభ్యర్థులకు రూ. 600. TG PGLCET (LL.M):సాధారణ అభ్యర్థులకు రూ. 1100, ఎస్సీ/ఎస్టీ అండ్ పీహెచ్ అభ్యర్థులకు రూ. 900. అయితే మే 18న జరిగే ఈ పరీక్షలు మొత్తం మూడు సెషన్లలో నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. 3 ఇయర్స్ కోర్సు కోసం మొదటి సెషన్ ఉదయం 09:30 నుండి 11:00 వరకు ఉంటుందని.. రెండవ సెషన్ మధ్యాహ్నం 12:30 నుండి 02:00 వరకు ఉంటుందని స్పష్టం చేశారు. 5 ఇయర్స్ కోర్సు అండ్ లా.వీ అభ్యర్థులకు సాయం త్రం 04:00 నుండి 05:30 వరకు పరీక్ష నిర్వహించబడుతుందని అధికారులు పేర్కొన్నా రు. పరీక్ష ముగిసిన తర్వాత మే 23న ప్రాథమిక కీ విడుదల చేస్తారు. జూన్ 5న తుది ఫలితాలను ప్రకటించే అవకాశం ఉందన్నారు. అర్హత గల అభ్యర్థులు మరింత సమాచా రం కోసం అధికారిక వెబ్‌సైట్ https://lawcet.tsche.ac.in సందర్శించవచ్చని తెలిపారు

## ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. బుకింగ్ పరిమితి పెంపు..

సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకు చాలా మంది రైలు ప్రయాణాన్ని ఎంచుకుంటారు. అయితే పండగల సమయంలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీనికి కారణం కర్ఫర్మ్ రైలు టికెట్స్ అవసరం. పండుగ సీజన్‌లో టికెట్ పొందడం యుద్ధంలో గెలవడం లాంటిదే. కానీ ఇప్పుడు భారతీయ రైల్వేలు, IRCTC ప్రయాణికులకు ఈ సమస్యను గుర్తించి మీ ప్రయాణాన్ని సులభతరం చేసే నియమాలలో కొన్ని ముఖ్యమైన మార్పులను చేశాయి.




**నెలలోలో 24 టికెట్స్:** రైల్వేలు సాధారణ ప్రయాణికులకు ముఖ్యంగా వారి కుటుంబాలతో ప్రయాణించే వారికి గణనీయమైన ఉపశమనం కలిగించాయి. IRCTC జారీ చేసిన కొత్త మార్గదర్శకాల ప్రకారం, మీరు ఇప్పుడు నెలకు మునుపటి కంటే ఎక్కువ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. మీ యూజర్ ఐడి మీ ఆధార్ కార్డుకు లింక్ చేయకపోయినా మీరు ఇప్పటికీ నెలకు 12 టిక్కెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. ఈ పరిమితి గతంలో ఆరుకే పరిమితం ఉండేది. కానీ గత సంవత్సరం పెంచింది. అయితే మీరు మీ ఐఆర్‌సీటీసీ ఐడిని ఆధార్‌తో లింక్ చేసి టికెట్ బుక్ చేసుకునేటప్పుడు ప్రయాణికుల ఆధార్ నంబర్‌ను ధృవీకరిస్తే, ఈ ప్రయోజనం రెట్టింపు అవుతుంది. అటువంటి వినియోగదారులు నెలకు 24 టిక్కెట్ల వరకు బుక్ చేసుకోవచ్చు. గతంలో పరిమితి 12గా ఉండేది.

# ట్రేడ్‌డీల్‌తో రైతులకు నష్టం ఉండదు : పీయూష్ గోయల్

(మొదటిపేజి తరువాయి) అమెరికాతో ట్రేడ్ డీల్ వల్ల భారత రైతులకు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎటువంటి నష్టం ఉండదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ (ూఱఅబంష్త +శీఝశ్రీ) స్పష్టం చేశారు. కొన్ని రంగాల్లో సున్నాశాతం సుంకాలు పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. అమెరికాకు ఎగుమతయ్యే అనేక ఉత్పత్తులపై అసలు సుంకాలే ఉండవన్నారు. అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ఆయన మీడియాతో మాట్లాడారు. "అమెరికాకు ఎగుమతయ్యే అనేక వస్తువులపై సుంకాలు ఉండవు. రత్నాలు, వజ్రాలు, దాదాపు 13 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు, స్మార్ట్‌ఫోన్‌లు సహా అనేక వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపైనా



సుంకాలు లేవు. సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీ, కొబ్బరి, జీడిపప్పు, కూరగాయలు, మామిడి, అరటి, జామ, బొప్పాయి, కివీ వంటి పండ్లు ఈ జాబితాలో ఉన్నాయి. మన దగ్గర్నుంచి ఎగుమతయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు 50శాతం నుంచి సున్నాకు తగ్గుతాయి. సేంద్రీయ ఎరువులు, అలంకరణ సామగ్రి, యంత్రాల ఎగుమతులకు గొప్ప అవకాశం. మేక్ ఇన్ ఇండియా బలోపేతానికే కొన్నింటిపై సుంకాలను సున్నా శాతానికి తీసుకొచ్చాం. అమెరికాతో ఒప్పందం ద్వారా భారత్‌కు గణనీయమైన లాభాలు ఉన్నాయి. వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తులకు ఈ ఒప్పందంలో పూర్తి రక్షణ కల్పించాం" అని తెలిపారు.

# ఈడ్పుగంటి సుందరయ్యకు ఘన నివాళులు

**- ప్రజల గుండెల్లో ఈడ్పుగంటి సుందరయ్య చిరస్మరణీయులు**
**- బలివే బ్రిడ్జికి సుందరయ్య వారధిగా నామకరణం చేస్తాం**
**- ఆయనతో 3 దశాబ్దాలకుపైగా అనుబంధం ఉంది.**
**- ఆయన పేరు చిరస్థాయిగా నిలుపుతాం.**





గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)

పెదవేగి మండలం విజయరాయి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ ఈడుపుగంటి సుందరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం నడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బలివే బ్రిడ్జి వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సుందరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి జోహార్ ఈడుపుగంటి సుందరయ్య అంటూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుందరయ్యతో తమకున్న జ్ఞాపకాలను నాయకులు, కుటుంబ సభ్యులు మరోసారి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ "కమ్యూనిస్టు పార్టీ నాయకులైన పుచ్చలపల్లి సుందరయ్య గారి స్ఫూర్తితో ఈడుపుగంటి నాగభూషణం (సుందరయ్య) అనే పేరు నామకరణం చేశారని, అదే స్ఫూర్తితో ఈడుపుగంటి సుందరయ్య కూడా ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయేలా జీవించారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకులుగా, విజయరాయి గ్రామ ఉపసర్పంచ్ గా, విజయరాయి సొసైటీ చైర్మన్ గా ఆయన నిర్వహించిన ప్రతి బాధ్యతలను నీతి నిబద్ధతతో పనిచేసి ఆ పదవులకు సైతం మరింత గౌరవం తెచ్చిన వ్యక్తి ఈడ్పుగంటి సుందరయ్యని ఎమ్మెల్యే కొనియాడారు.సుందరయ్య తో తనకు మూడు దశాబ్దాలపైగా ఎంతో అనుబంధం ఉందని, రాజకీయంగా పార్టీ పరంగానే కాకుండా తనతో ఎంతో వ్యక్తిగత సాన్నిహిత్యం కలిగిన వ్యక్తి సుందరయ్యని, అటువంటి మహనీయుని విగ్రహాన్ని, ఆయన పేరుతో నిర్మించిన సుందరయ్య ఘాటు ను ఆవిష్కరించే సదవకాశం తనకు దక్కడం ఎంతో గర్వకారణంగా భావిస్తున్నానని అన్నారు.ప్రజలందరి కోరిక మేరకు త్వరలోనే బలివే బ్రిడ్జి కు సుందరయ్య వారిదిగా నామకరణం చేసే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే చింతమనేని తెలిపారూ.ఈ కార్యక్రమంలో సుందరయ్య సతీమణి ఈడుపుగంటి లక్ష్మి,ఆయన కుమారుడు టిడిపి నాయకులు ఈడుపుగంటి గిరిబాబు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామసీత, బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, విజయరాయి సొసైటీ చైర్మన్ బొప్పన సుధా , జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్ , పెదవేగి సొసైటీ చైర్మన్ తాత సత్యనారాయణ , మండల పార్టీల అధ్యక్షులు ఈడ్పుగంటి అనిల్ , నంబూరు నాగరాజు, మరడాని రవి, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు ఉపయోగించుకోవాలి

గుంటూరు : ఫిబ్రవరి 8
గాయత్రి వార్తలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్), రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ లను ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. రెవిన్యూ క్లినిక్ లలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, గుంటూరు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారులు గ్రామ స్థాయి రికార్డులతో హాజరు అవుతారని తెలిపారు. మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించి నమోదు చేయడంతో పాటు, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అప్పటికప్పుడే పరిష్కారం చేయలేని సమస్యలను వారం రోజులలో



పరిష్కారం చేయుటకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను డివిజనల్, మండల రెవిన్యూ అధికారులు సమర్పిస్తామని వివరించారు.రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. మీకోసం వెబ్ సైట్ లో ఆర్జీలు సమర్పించవచ్చున్నారు.ప్రజలు తమ సమస్యలను మీకోసం వెబ్ సైట్ లోను అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. అర్జీల వివరాలు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు.

# ఏడాదిన్నర పాలనలో ఎన్నో విజయాలు సాధించాం.

**- ప్రకటన విడుదల చేసిన మంత్రి కొలుసు పార్ధసారథి**
**- రహదారులు నిర్మాణంతో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు.**
**- రూ 40కోట్లతో నియోజకవర్గములో మండలంలోని పలు గ్రామాల అనుసంధానం చేస్తూ 45 కి.మీ.లు శరవేగంగా బీటీ రోడ్లు పనులు.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



నూజివీడు పట్టణంతో అనుసంధానం చేస్తూ నియోజకవర్గములోని అన్ని మండలాల్లో బీటీ, సిసి రోడ్లు మునుపెన్నడూ లేని విధంగా రహదారులు నిర్మించామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు.ఆగిరిపల్లి మండలంలో సుమారు.రూ.40కోట్లతో 45 కిలో మీటర్లు బి, టి, రోడ్లు నిర్మించడానికి కంకణం కట్టుకున్నామని ఇప్పటికే పనులు ప్రారంభమయ్యి శరవేగంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. అడవి నెక్కలం నుండి ఆగిరిపల్లి వరకు, ఆగిరిపల్లి నుండి రావిచర్ల అడ్డరోడ్డు వరకు,ఆగిరిపల్లి నుండి చొప్పరమెట్ల,ఈదురగూడెం వరకు,వట్టిగుడిపాడు రామన్నగూడెం మీదుగా నూజివీడు రాజీవ్ సర్కిల్ వరకూ రహదారుల పనులు ప్రారంభించి శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. నూజివీడు పట్టణ అభివృద్ధికి అహర్నిశలు పని చేస్తున్న మంత్రికి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో ఏళ్ల నుండి నియోజకవర్గము అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని నియోజక వర్గాన్ని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కిస్తున్న మంత్రికి నియోజకవర్గ, ఆగిరిపల్లి మండల గ్రామాల ప్రజలు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఒక్క తట్టమట్టికూడా వేయని రోడ్లను సైతం బిటి, సి సి రోడ్లు గా మారుస్తూ చిరకాల కళను నెరవేరుస్తున్న మంత్రివర్యుల పట్ల కూటమి నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుంటూరు నగరంలో తాగునీటి సరఫరాలో అంతరాయం

గుంటూరు ఫిబ్రవరి 9
గాయత్రి వార్తలు

గుంటూరు నగరంలో తాగునీటి సరఫరాలో అంతరాయం కలిగింది. మంగళవారం సాయంత్రం పాక్షికంగా, బుధవారం ఉదయం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు..తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ నుండి నీటిని పంపింగ్ చేసే లైనుపై, సీతానగర్ వద్ద లీకేజీ ఏర్పడింది.నీటి వృధాను అరికట్టడానికి, ఫిబ్రవరి 9వ తేదీ ఉదయం 6 గంటల నుండి మరమ్మతు పనులు చేపట్టనున్నారు. దీనివలన ఫిల్టరేషన్



ప్లాంట్ పూర్తిగా నిలిపివేయబడుతుంది.నీటి సరఫరా నిలిచిపోయే ప్రాంతాలు: "తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ పరిధిలోని నెహ్రూనగర్, శారదకాలనీ, వసంతరాయపురం, రాజీవ్ గాంధీ నగర్, హనుమయ్యనగర్, స్తంబాలగరువు, శ్యామలనగర్, గుజ్జనగుండ్ల, కోర్ట్ కాంపౌండ్, ఏటి అగ్రహారం, నల్ల చెరువు, బిఆర్ స్టేడియం, శ్రీనివాసరావు తోట మరియు తారకరామనగర్ రిజర్వాయర్ల ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది."విజ్ఞప్తి: నగర ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి, ముందుగానే తమకు కావలసిన నీటిని నిల్వ చేసుకోవాలని మరియు నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ కె.మయూర్ అశోక్ కోరారు.

# భారత్ బడ్జెట్ 2026పై సమావేశం

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్,బి.ప్రభాకర్




ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాజీ శాసనసభ్యులు గంట మురళి,ఏలూరుజిల్లా బీజేపీ అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ తో కలిసి ఏలూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆదివారం భారత్ బడ్జెట్ 2026 పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ 2026-27 భారత కేంద్ర బడ్జెట్‌ను 2026 ఫిబ్రవరి 1న మోడీ మంత్రిత్వ శాఖ తరపున ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో సమర్పించారని తెలిపారు. ఈ బడ్జెట్ 2026--27 ఆర్థిక సంవత్సరానికి భారత ప్రభుత్వ ఆర్థిక విధానం, పన్నుల ప్రతిపాదనలు, వ్యయ ప్రాధాన్యతలను వివరించిందన్నారు.ఈ బడ్జెట్లో ముఖ్యంగా మన ఆంధ్ర రాష్ట్రానికి చాలా ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన శ్రీకాళహస్తి వాసి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు ఫిబ్రవరి 8: రిపోర్టర్ : మునిరత్నం



అమరావతి రాజధానిలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు స్వగృహంలో మాజీ ఎమ్మెల్సీలు బచ్చుల పుల్లయ్య, గౌనివారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గాండ్ల విశాలాక్షి మరియు గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మరియు తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కన్నవరం హరిబాబు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా పెద్దలతో కలిసి కన్వీనర్ గాండ్ల విశాలాక్షి మరియు హరిబాబు ఎలక్షన్ ముందు గాండ్ల కులస్తులకు ఇచ్చిన బిసి డిక్లరేషన్ లో భాగంగా డిమాండ్ల వినతి పత్రాన్ని సీఎం గారికి అందజేశారు. ఇందులకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని పత్రికాముఖంగా తెలపడం జరిగింది.

# బీజేపీ నేతల సమావేశం

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



ఏలూరు జిల్లా,కుకునూరు గ్రామంలో ధార్మిక సెల్ శాఖ జిల్లా కో-కన్వీనర్ వాడపల్లి లక్ష్మణ చార్యులు నివాసంలో ఆదివారం బీజేపీ నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా యువ మోర్చ నాయకులు సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యువతకు అందిస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై యువకులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో యువత మధ్యకు తీసుకువెళ్లి, వాటి ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు.యువత బీజేపీ విధానాలను అర్థం చేసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు తూము వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి రామాచారి, కార్యదర్శి మణికంఠ, ఉపాధ్యక్షులు కృష్ణార్జున రావు,శేషగిరి, యాదవ్ పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# అమరావతిలో హోరెత్తిన కార్మిక గర్జన : 12న సార్వత్రిక సమ్మెకు నోటీసు!




అమరావతి దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సార్వత్రిక సమ్మెలో భాగంగా నేడు అమరావతి పంచాయతీ వర్కర్ యూనియన్ ఈ నెల 12న సార్వత్రిక సమ్మెలో మేము పాల్గొంటున్నామని గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజుకి సమ్మె నోటీసు ఇవ్వటమైంది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు పల్నాడు ఉపాధ్యక్షులు బి సూరిబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు కి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇవ్వాలని డ్రెస్ కోడ్ మొదలు గు సౌకర్యమైన మెటీరియల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కుల్ని కాలరాస్తుందని కార్మికులకి పని భద్రత లేకుండా పోతుందని పని గంటలు పెంచి కార్మికులు శ్రమ దోపిడీ బడా కార్పొరేట్ వర్గాలకి దోచిపెడుతుందని విమర్శించారు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా అన్ని కార్మిక వర్గాలు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కొజ్జా రాంబాబు కార్యదర్శి గుడిసె సతీషు శ్రీనివాసరావు తదితరి పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# అక్షయ్ కుమార్ కుటుంబానికి శాలివాహన సంక్షేమ సంఘం అండ



గాయత్రి వార్తలు
విద్యుత్ ప్రమాదానికి గురై రెండు చేతులు కోల్పోయిన అక్షయ్ కుమార్ ఉదంతం అత్యంత బాధాకరమని, ఆ కుటుంబానికి శాలివాహన సంఘం అండగా ఉంటుందని రాష్ట్ర శాలివాహన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వర్ రావు పేర్కొన్నారు. పరామర్శ: కనిగిరి పట్టణంలో విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు చేతులు కోల్పోయిన బాలుడు అక్షయ్ కుమార్‌ను బసవేశ్వర్ రావు స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి అక్షయ్ కుమార్ తల్లిదండ్రులను కలసి పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.31,500 లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అక్షయ్ కుమార్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు."కులానికి చెందిన బిడ్డ కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అక్షయ్ కుమార్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ, సంఘం తరపున సాధ్యమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం."పారేళ్ళ బసవేశ్వర్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ మాట్లాడుతూ పిల్లవానికి వైద్య మరియు ఇతర సహాయ సహకారాలు అందించడానికి ఇప్పుడైనా సంప్రదించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాలివాహన సంఘం నాయకులు మార్కాపురం జిల్లా నాయకులు తిరుపతయ్య, శాలివాహన సంక్షేమ సంఘం కనిగిరి నాయకులు కొర్రపాటి ఓబులేసు, పట్నం నరసింహ, గొట్టం అంజి కుమార్, మాలపాటి సంజీవయ్య, ఎర్రయ్య,మరియు కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# రూ.31,53,000 పలికిన తలనీలాల వేలం పాట.



గాయత్రి వార్తలు
శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దేవస్థానానికి సంబంధించి తలనీలాలు వేలం పాట రూ.31,53,000 పలికినట్లు దేవదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య తెలిపారు. దేవాలయంలో భక్తులు సమర్పించిన తలనీలాలు పోగు చేసుకునే హక్కు కోసం ఆలయ ప్రాంగణంలో శనివారం బహిరంగవేలం పాట నిర్వహించారు. అలాగే కొబ్బరికాయలు, లడ్డూ, అమ్ముకొనుటకు హక్కు, పచ్చికొబ్బరి చిప్పల సేకరణ హక్కులకు వేలం పాటలు పూర్తయ్యాయి. ఈ వేలం పాటల ద్వారా గతేడాది కంటే రూ.18 లక్షల అధిక ఆదాయం రానున్నట్లు కార్య నిర్వహణాధికారి నాగయ్య తెలిపారు. మిగిలిపోయిన ఐస్‌క్రీం మరియు హోటళ్ల నిర్వహణకు త్వరలో వేలం పాట నిర్వహిస్తామని దేవదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య తెలిపారు. పాలక మండలి ఛైర్మన్ సిద్ధం నరసింహులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో బాధపడే వారికీ ఆపన్న హస్తం..

# ముఖ్యమంత్రి సహాయనిధి



గాయత్రి వార్తలు
గిద్దలూరు నియోజకవర్గంలోని 22 మందికి రూ. 11,27,015-00 లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన శాసనసభ్యులు ముత్తుముల.గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 22 మందికీ 15 వ విడతగా మంజూరు అయిన, రూ,11,27,015-00 లు (అక్షరాల పదకొండు లక్షల ఇరవై ఏడు వేల పదిహేను రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 819 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 7,58,46,575 -00 లు (అక్షరాల ఏడు కోట్ల యాభై ఎనిమిది లక్షల నలభై ఆరు వేల ఐదు వందల డెబ్బై ఐదు రూపాయలు) అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీలో ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి జన్మదిన వేడుకలు



కనిగిరి, ఫిబ్రవరి 08: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కనిగిరిలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఖావీజ) ఆవరణలో ఏఎంసీ ఛైర్మన్ యారవ రమాశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళ కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేశారు. తమ ప్రియతమ నాయకుడు 'ఉగ్రన్న'కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నినాదాలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన పడుతున్న శ్రమను, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉగ్ర నరసింహా రెడ్డి నిరంతరం ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం పాటుపడుతున్నారని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ పాలక మండలి సభ్యులు, స్థానిక టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఉగ్ర జన్మదినం నాడు.. చిరు వ్యాపారులకు జీవనోపాధి బాట





గాయత్రి వార్తలు
ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 53వ జన్మదినం సందర్భంగా చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించే దిశగా చేపట్టిన సేవా కార్యక్రమం మానవీయతకు ప్రతీకగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేయడం ద్వారా వారికి నిలకడైన ఆదాయ మార్గాన్ని చూపించారు.ఆదివారం సుమారు 20 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేయడంతో పాటు, ఎండను తట్టుకునేందుకు నీడనిచ్చే గొడుగులు కూడా అందజేశారు. ఈ తోపుడు బండ్ల ద్వారా చిరు వ్యాపారులు పండ్లు, కూరగాయలు తదితర సామాగ్రిని విక్రయిస్తూ తమ కుటుంబాలను గౌరవంగా పోషించుకునే అవకాశం లభించిందని లబ్ధిదారులు తెలిపారు.ఈ సందర్భంగా చిరు వ్యాపారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, కష్టకాలంలో తమకు అండగా నిలిచి ఉపాధి చూపిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి, అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. దానం కాదు... ఆత్మగౌరవంతో జీవించే అవకాశం ఇచ్చిన సహాయం ఇది అని వారు పేర్కొన్నారు.జన్మదిన వేడుకలను సంప్రదాయ పరిమితుల్లో కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేలా నిర్వహించడం అభినందనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఉగ్ర నరసింహారెడ్డి చేపట్టిన ఈ సేవా కార్యక్రమం చిరు వ్యాపారుల జీవితాల్లో కొత్త ఆశను నింపిందని పేర్కొన్నారు.

# నేడు మార్కాపురం కలెక్టరేట్‌లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

గాయత్రి వార్తలు



మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం (ఫిబ్రవరి 9) 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు. మార్కాపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం. నిర్వహించబడుతుంది.జిల్లాలోని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.అర్జీదారులు తమ ఫిర్యాదులను లేదా సమస్యలను లిఖితపూర్వకంగా (అర్జీ రూపంలో) స్పష్టంగా రాసి సంబంధిత అధికారులకు అందజేయాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్జీలను పరిశీలించి, సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.కావున, మార్కాపురం జిల్లా పరిధిలోని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ విన్నపాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# శ్రీ మదియలేశ్వర స్వామి 6 వ వార్షికోత్సవం లో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల





గాయత్రి వార్తలు
గిద్దలూరు పట్టణంలోనీ కొంగలవీడు రోడ్డు వెలసిన శ్రీ మడియాళేశ్వర స్వామి 6 వ వార్షికోత్సవం సందర్భంగా రజక సంఘం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు కమిటీ సభ్యులు మేళ తాళాలతో సాగర స్వాగతం పలికారు వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీర్వాదం పొందినారు అనంతరం రజక సంఘం కమిటీ సభ్యులు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అంబవరం శ్రీనివాస్ రెడ్డి , కొత్తపల్లి శ్రీను పట్టణ అధ్యక్షుడు షేక్ షెహన్ షా వలి , పాలుగుళ్ళ చిన్న శ్రీనివాస్ రెడ్డి , గుడి అధ్యక్షుడు చలిజాముల కాదరయ్య, సంఘ అధ్యక్షుడు పాలకవీటి బాల చెన్నయ్య , బిల్లా రమేష్, తురిమెళ్ళ సురేష్, వేములపాటి చంటి, వేములపాటి చెన్నయ్య, చిలకల రమణ , బోయిలపల్లి కిషోర్ , ఈశ్వరయ్య తదితరులు వార్షికోత్సవంలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందినారు.

## నివాళులు అర్పించిన

# ముత్తుముల క్రిష్ణ కిశోర్



గిద్దలూరు :
గాయత్రి వార్తలు
గిద్దలూరు మండలం నరవ గ్రామంలో యస్ సి పాలెం లో నివాసం ఉంటున్న తండ్రి దుగ్గేపోగు రాజు తల్లి రిప్తా కుమార్తె అయిన దుగ్గేపోగు తబితా (12) ఆటో తగిలి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి వారి గ్రామం వద్దకు వెళ్లి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కళ్ల ముందు అల్లారు ముద్దుగా పెంచుకున్న పాప మరణించడం ఎంతో దురదృష్టం , బాధాకరం అని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతి తేలిపారు వీరితో పాటు కంచెం రెడ్డి రాజ గోపాల్ రెడ్డి, ఈదుల జయరాం రెడ్డి, దామిరెడ్డి నర్సిరెడ్డి, వైజా జయప్రకాష్ రెడ్డి, ఈదుల శ్రీనివాస్ రెడ్డి, ఆటో రమణా రెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

*GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,* SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.